www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 9 | శుక్రవారం, 29 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 9 | FRIDAY, MAY 29, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

- ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!
- హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు
- చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం
- అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి
- ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

2

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

- డకెన్–బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రధాని నరేంద్ర మోడీ సమీక్ష

2 లో..



## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

- కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు
- ధాన్యం కొరుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్

2 లో..






# మహానేత ఎన్టీఆర్

- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు • తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత • ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక • కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే! • విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు • హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని మైత్రీవనంలో ఏర్పాటు చేసిన ఎన్టీర్ విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్ పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి మిగతా 2లో..

## ప్రతి పౌరుడికి సంక్షేమ కార్డు

- ఏ శాఖ, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో స్పష్టంగా తెలిసేలా యూనిఫైడ్ కార్డులుండాలని సూచన
- అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్
- ఆధార్ తరహాలో యూనిఫైడ్ ఐడెంటిటీ నెంబర్ ఇవ్వాలి
- సంబంధిత అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

2

# సిద్ధరామయ్య రాజీనామా



- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందజేసిన కర్నాటక సిఎం • అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన • జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి • రాష్ట్రంలోనే ఉండి.. క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతా • మీడియా సమావేశంలో సిద్ధరామయ్య ప్రకటన • సిద్దరామయ్యకు డికె పాదాభివందనం • బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఘటన

**బెంగళూరు, మే28:** కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య విడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. మిగతా 2లో..



## నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

**న్యూఢిల్లీ, మే28:** భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు గురువారం పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాను నియమించింది. మిగతా 2లో..




# ₹237 కోట్లు

- రాయదుర్గం పాన్ మక్తాలో రికార్డు ధర పలికిన టిజిఐఐసి భూములు • 6.29 ఎకరాల భూమి ఈవేలంలో రూ.1,490.73 కోట్లకు విక్రయం • గతేడాది ఇదే ప్రాంతంలో రూ.177కోట్లు పలికిన ఎకరం భూమి ధర

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ మిగతా 2లో..

## 20 లక్షల ఇండ్లు కట్టిస్తేనే ఓట్లు అడగాలి

- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌దే • ఆత్మగౌరవ గృహాలు కట్టించిందది బీఆర్ఎస్ • మీలా.. డబ్బా ఇండ్లు కాదు.. డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాం • ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సవాల్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆరఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. మిగతా 2లో..






## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు • భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం • మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న మిగతా 2లో..

## కాజీపేటలో త్వరలో రైళ్ల తయారీ

- ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్ల తయారీనే లక్ష్యం • కొత్తగా అందుబాటులోకి ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, రీజనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీ • సురక్షితమైన కోచ్ డిజైన్, అధునాతన సౌకర్యాలు • కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

2 లో..



## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

**న్యూఢిల్లీ, మే28:** అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్–బెట్వా ప్రాజెక్టు ఓ నమనాగా నిలవాలని చెప్పారు. కెన్–బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సవిక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారి తీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0'ను కూడా సవిక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించా రు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయా లను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నా రు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## ఎకరం రూ.237 కోట్లు..

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ–వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై–రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ, అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

## 20 లక్షల ఇండ్లు కట్టిస్తేనే ఓట్లు అడగాలి

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? ఎరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సవిక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్, బీఆరఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.



## ప్రతి పౌరుడికి సంక్షేమ కార్డు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలన్నారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు.

ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరా లని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్ ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 'హర్మ్యాజ్'లో మరోసారి ఉద్రిక్తత!

**న్యూఢిల్లీ, మే28:** ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి మరోసారి రణక్షేత్రంగా మారింది. ఇరాన్ సైనిక చర్యలను అడ్డుకునేందుకు మెరుపు దాడులు నిర్వహించింది అమెరికా. బుధవారం అర్ధరాత్రి అత్యంత కీలకమైన స్థావరాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో ని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని మరింత పెంచుతూ అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ప్రయోగించిన నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయ నగరం సమీపంలో ఉన్న ఒక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై అమెరికా క్షిపణి దాడులు చేసింది. ఈ దాడుల వల్ల ఐదో డ్రోన్ ప్రయోగాన్ని అమెరికా అడ్డుకోగలిగింది. ఈ దాడులు కేవలం ఆత్మరక్షణ కోసం చేసినవని అమరికా స్పష్టం చేసింది. అమెరికా అధికారుల కథనం ప్రకారం బంద్ అబ్బాస్ సమీపంలోని ఆ కేంద్రం నుంచి అమెరికా నౌకలపై మరిన్ని డ్రోన్లను ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధమమవుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణించే వాణిజ్య నౌకలకు, అమెరికా సైనిక బలగాలకు ఈ కేంద్రం వల్ల తీవ్రమైన ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ డిఫెన్సివ్ స్ట్రైక్స్ నిర్వహించినట్టు వైట్ హౌస్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బందర్ అబ్బాస్ ప్రాంతంలో భారీ పేలుళ్లు జరిగాయి. అమెరికా క్షిపణులు ఇరాన్ సైనిక మౌలికసదుపాయాలను తాకగానే ప్రాంతంలోని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. కనీసం మూడు భారీ పేలుళ్లు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ పూర్తి చేసిందని, దీని వల్ల డ్రోన్ల ముప్పు తొలగిపోయిందని ప్రకటించాయి. ఈ దాడులు జరుగుతున్న టైంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఫ్రీఫాల్లో ఉందని, అక్కడ ద్రవ్యోల్బణం 250 శాతానికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉందని, వారు శాంతి చర్చల కోసం తహతహలాడుతున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. చర్చల పేరుతో ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేదుకు ఒమన్, ఇరాన్ మధ్య ఒప్పంద కుదిరిందన్న వార్తలను వైట్ హౌస్ తోసిపుచ్చింది. అటువంటి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఏదీ లేదని, అది కేవలం కల్పితమని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి ఒక అంతర్జాతీయ జలమార్గమని, దానిపై ఏ ఒక్క దేశం నియంత్రణను అమెరికా అంగీకరించబోదని ట్రంప్ కచ్చితమైన హెచ్చరికలు జారీ చేశారు.

### చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం: ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

**మాస్కో, మే28:** ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మ్యాజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వ హించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చి వేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మ్యా జ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోం దని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేప ట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరు గుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్ని కలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇ రాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు.

# సిద్ధరామయ్య రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామిల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

### సిద్ధరామయ్యకు డికె పాదాభివందనం

కర్నాటక కాంగ్రెస్‌లో మార్పు అనివార్యమయ్యింది. సిద్ధరామయ్య తన సీఎం పదవి నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బెంగుళూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. సీఎం సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్న డిప్యూటీ సీఎం శివకుమార్ ఆ తర్వాత పాదాభివందనం చేశారు. సిద్ధరామయ్య కాళ్లను మొక్కి డీకే శివ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రేక్‌ఫాస్ట్ విటింగ్ సమయంలో ఈ ఘటన జరిగింది. గురువారం రాష్ట్ర గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ అపాయింట్‌మెంట్ సిద్ధరామయ్య తీసుకున్నారు. ఉదయం తన క్యాబినెట్ మిత్రులకు సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు ఏర్పాటు చేశారు. తన అధికార నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు ఆయన క్యాబినెట్ మిత్రులు కూడా బ్రేక్‌ఫాస్ట్ విటింగ్‌కు హాజరయ్యారు. శివకుమార్‌ను సీఎం సిద్ధరామయ్య హత్తుకున్న ఫోటోను సీఎంవో ఆఫీసు రిలీజ్ చేసింది. ఇక తర్వాత సిద్ధరామయ్య పాదాలను శివకుమార్ తాకారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే సీఎం సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకున్నారు.

## నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

పంజాబ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కేవల్ సింగ్ ధిల్లాన్ పేరును ప్రకటించింది. హరియాణా అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బీజేపీ అధ్యక్షుడిగా అభిషేక్ దేబ్‌రాయ్‌ను నియమించింది. తొలిసారి ఎంపీ అయిన హర్ష్ మల్హోత్రాకి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆయన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. తూర్పు ఢిల్లీ నియోజకవర్గానికి హర్ష్ మల్హోత్రా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశ రాజధానిలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేందుకు మల్హోత్రాను అధ్యక్షుడిగా ప్రకటించారు.

## కాజీపేటలో త్వరలో రైళ్ల తయారీ

**న్యూఢిల్లీ, మే28:** కాజీపేటలో రైళ్ల తయారీ యనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సవిక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే28:**

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సవిక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సవిక్ష నిర్వహించామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, మే28:** అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది.

సంపుటి: 2 సంచిక: 9 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ శుక్రవారం, మే 29, 2026 ||



## బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి మృతికి పల్లె రవికుమార్ గౌడ్ సంతాపం

చౌటుప్పల్ మే 28 వార్తా వేదిక సూర్య

బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి ఈ నెల 23వ తేదీన ఉదయం 7 గంటల 45 నిమిషాలకు మరణించడం పట్ల తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొంగు ప్రసాద్ గౌడ్ నివాసానికి వెళ్లిన పల్లె రవికుమార్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృవియోగం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆ భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అలాగే కుటుంబ సభ్యులకు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట బీసీ సంఘా రాష్ట్ర నాయకుడు పాలకూరి కిరణ్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు పోగుల ప్రకాష్, బొంగు అంజన్ కుమార్, మల్లయ్య, బిక్షపతి తదితర నేతలున్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

చౌటుప్పల్ మే 28 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 103వ జయంతి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావు కు దక్కిందన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో జరిగినది

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి తడక కోటేష్, పోలోజు గోవిందా చారి వెంకటేశం, అంతటి కిష్టయ్య అంజయ్య లక్కారం జంగయ్య గౌడ్ బొంగు బాదుషా చెరుకు అశోక్ గౌడ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఐసీఏఆర్ నూతన డైరెక్టర్‌గా మీనాక్షి సుందరం బాధ్యతల స్వీకారం

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :



ఐసీఏఆర్, ఐఐఏఆర్‌కు సంబంధించిన నారం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి సుందరం గారిని పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్‌లో సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి సుందరంకి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు. వ్యవసాయ పరిశోధన, రైతు సంక్షేమానికి సంబం ధించిన కార్యక్రమాల్లో ఐసీఏఆర్ కీలక పాత్ర పోషిస్తోందని, కొత్త డైరెక్టర్ నాయకత్వంలో సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, ఐఐఆర్ సీఈవో సదన్న, జస్వంత్, వేణుగోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తున్నాం

## బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

చౌటుప్పల్ మే 28 వార్తా వేదిక సూర్య

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు వినరయి విజయన్ ఇండ్లపై ఈ డి చేపట్టిన దాడులను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ఖండిస్తూ చౌటుప్పల్ సిపిఎం పార్టీ మండల మరియు మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి సొంత ఇల్లు లేదు, పదవికి రాజీనామా చేసి, కిరాయి ఇంట్లో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడి దాడులు చేయడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలపై నేరుగా దాడులు జరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను, ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. కమ్యూనిస్టులు నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలను వడ్డీ నటువంటి చరిత్ర, స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్లతోటి పోరాడిన చరిత్ర, నేడు ఈడి దాడులకు భయపడి ప్రశ్నించే హక్కును కోల్పోమని అన్నారు. ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్గా దాడులు చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు దుర్వినియోగం చేయడాన్ని తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ



మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, అంతటి అశోక్, తూర్పునూరు మల్లేష్, చికురు ఈదయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బావుండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, యాట బాలరాజు, తిగుళ్ల యాదమ్మ, తిగుళ్ల శంకరయ్య, బాలగోని బాలరాజు, మోగుదాల రాములు పాల్గొనడం జరిగింది.

# రైతుల వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి



## టి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి

చౌటుప్పల్ మే 28 వార్తా వేదిక సూర్య

మునుగోడు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి దామర గ్రామాల్లో ఉన్నటువంటి ఐకెపి సెంటర్లను మరియు నారాయణపురం మండలంలోని అతిపెద్ద ఐకెపి సెంటర్ సర్వేల్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి గురువారం సందర్శించి రైతుల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు నష్టపోయిన ధాన్యాల వివరాలను పేపర్లో రాసి వివరాలను అందజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, నర్రి స్వామి న్యాయవాది మాట్లాడుతూ రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు కాబట్టి రైతులు ఏడాది కష్టపడి పండించిన పంటను కొనకుండా ఆలస్యం చేయడం చాలా విచారకరం చాలా దుర్మార్గం కాబట్టి వెంటనే ప్రభుత్వం రైతుల యొక్క ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అదేవిధంగా వర్షాలతో తడిసినటువంటి ధాన్యాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని కూడా రైతుల తరఫున తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్, సాతిరి నేపాల్, పరిక రమేష్, దాసరి యాదయ్య, మాదిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, చిత్రాల బుచ్చి రాములు, ఉడుగు అనిల్, మాదిరెడ్డి అమరేందర్ రెడ్డి, అనేకమంది రైతులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ 14వ వార్షికోత్సవ వేడుకలు






చౌటుప్పల్ మే 28 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా 14వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గౌరీశ ఫౌండేషన్ ఫౌండర్స్ కర్నాటి అనిల్ స్వప్న హైదరాబాద్ పుణ్య దంపతుల సహాయార్థంతో చౌటుప్పల్ చుట్టూరా ఉన్న కండరాల క్షీణిత వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన 45 మంది దివ్యాంగుల బాధితులకు ఒక్కొక్కరికి 2000 రూ. చొప్పున విలువైన నిత్యవసర సరుకులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ మన్మధ కుమార్ చౌటుప్పల్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ 14 ఏళ్ల సేవా కార్యక్రమాలు నన్ను మరింత బాధ్యత పెంచాయి నాతోటి బాధితులకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని మనసున్న దాతలు లేకపోతే నేను లేనని వాళ్ల సహాయ సహకారాలు ఉండబట్టే సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నాను వాళ్లే నా దేవుళ్ళు అని అన్నారు అలాగే బాధితుల స్థితిగతులు వివరించారు దివ్యాంగులను కించపరిచిన అవమానపరిచిన 92 సెక్షన్ ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సిఐ గారిని కోరడం జరిగింది సీఐ మాట్లాడుతూ ప్రతిసారి ఇలాంటి ప్రోగ్రామ్స్కి పిలుస్తున్న బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయినందుకు బాధపడుతున్నాను ఎంత మంచి కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అలాగే నా వంతు



సహాయ సహకారాలు అందిస్తానని మరియు సైబర్ క్రైమ్ దృష్టిలో పెట్టుకొని మీరందరూ కూడా అప్రమత్తంగా ఉండాలి అని చెప్పడం జరిగింది దివ్యాంగుల సమస్యలు నా దృష్టికి వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానని మాట్లాడారు అనంతరం శ్రీ కర్నాటి అనిల్ స్వప్న గార్లు సమకూర్చిన భోజనాన్ని స్వీకరించి దివ్యాంగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పి యాదయ్య ప్రతిభ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రకాష్ తండ మహేష్ అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.



## తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ : ఉస్కామూరి విజయ్ కుమార్

### - ఎన్టీఆర్ ఆశయాలతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిరునామాగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి సందర్భంగా మైలర్ దేవ్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకుడు ఉస్కామూరి విజయ్ కుమార్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలనుస్మరించుకున్నారు. అనంతరం ఉస్కామూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సాధారణ కుటుంబంలో జన్మించి తన కృషి, పట్టుదలతో సినీరంగంలో అగ్రస్థానానికి చేరుకుని కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదిం చుకున్నారని పేర్కొన్నారు. సినీ రంగంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యంగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, కర్ణుడు, దుర్యోధనుడు వంటి పౌరాణిక పాత్రలను అత్యద్భుతంగా పోషించి ప్రజల మనసుల్లో దేవతాసమాన స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తన నటన ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహానటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజాసేవకు కొత్త అర్థం తీసుకువచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని ఉస్కామూరి విజయ్ కుమార్ పేర్కొన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం భారత రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టమని తెలిపారు. ఢిల్లీ పాలకుల ముందు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ధైర్యవంతుడు ఎన్టీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. రూ.2 కిలో బియ్యం పథకం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచారని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించి మహిళా సాధికారతకు మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలు పదవుల కోసం కాకుండా ప్రజల సేవ కోసం చేశారని, నేటి రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువతలో సేవాభావం పెంపొందించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఎప్పుడూ కోరుకునేవారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఉస్కామూరి విజయ్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే శక్తి టీడీపీకి ఉందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపు నిచ్చారు. అన్నగారి ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి యువతలో చైతన్యం కల్పించాలని సూచించారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఉస్కామూరి విజయ్ కుమార్ పేర్కొన్నారు.

సంపుటి : 2 సంచిక: 9 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
శుక్రవారం, మే 29, 2026



## కాంగ్రెస్ నాయకుడు భాష శ్రీనివాస్ నేతకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :
కాంగ్రెస్ నాయకులు భాష శ్రీనివాస్ నేత జన్మదిన సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భాష శ్రీనివాస్ నేతకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, సరికొండ వెంకటేష్, బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా, ఓం ప్రకాష్, కోట పవన్ కుమార్ నేత, కిషోర్ కృష్ణ తదితరులు పాల్గొని భాష శ్రీనివాస్ నేతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవలో భాష శ్రీనివాస్ నేత మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ప్రజ సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 28(వార్త వేదిక సూర్య)



ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యమని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో డ్రైనేజ్ పొంగడంతో స్థానికుల ఫిర్యాదుల మేరకు గురువారం వెంటనే ఈ విషయం తెలుసుకున్నె అక్కడికి చేరుకుని హెచ్ఎండబల్యూఎస్ఎస్ బి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మంత్రులు

యాదగిరిగుట్ట మే 28 (వార్త వేదిక సూర్య ) :



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రులు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐ. టి పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవిన్యూ సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ రెడ్డి, వేముల వీరశం, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటాం ఆందోళన వద్దన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోంది అని అన్నారు . రాజకీయాల కోసమే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారు.ప్రతిపక్షాల ఉచ్చులో తెలంగాణా రైతాంగం చిక్కొద్దు అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. 10097 వేల కోట్లు రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. రబీ సీజన్లో ఇంతటి దిగుబడి రావడం సరికొత్త రికార్డ్ గా నమోదైంది. కొనుగోళ్లలోను రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త రికార్డ్ సృష్టిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ అనుకూల విధానాల తోటే ఇంతటి దిగుబడి, కొనుగోళ్ళు వచ్చిందన్నారు. చివరి గింజవరకు కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఇందులో ఎటువంటి అపోహలకు ఆస్కారమే లేదన్నారు.తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నాం, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,

రైతాంగానికి నష్టం వాటిల్లే ఏ చర్యను ప్రభుత్వం సమర్థించదు అని తెలిపారు. రామాజీపేట వద్ద ప్రభుత్వ గోదాములలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.

# తెలుగు జాతి గర్వకారణం ఎన్టీఆర్ - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



### - ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :
భారతరత్న, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీనటుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ ని కొనియాడారు. సినీ రంగంలో తన అసామాన్య నటనతో కోట్లాది తెలుగు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ , రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, సామాన్యుల గౌరవం, రైతుల అభ్యున్నతి కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి అతి తక్కువ కాలంలో ప్రజల మన్ననలు పొందిన అరుదైన నాయకుడు ఎన్టీఆర్ గారేనని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, పేదల సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పులు తీసుకువచ్చాయని గుర్తుచేశారు.సినీ రంగంలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, కర్ణుడు వంటి పౌరాణిక పాత్రలకు జీవం పోసి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో దేవతా స్వరూపంగా నిలిచిన మహానటుడు ఎన్టీఆర్ ని ఎమ్మెల్యే కొనియాడారు. రాజకీయాల్లోనూ ఆయన నిబద్ధత, పరిపాలనలో తీసుకున్న ధైర్య నిర్ణయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రస్తుత రాజకీయ నాయకులు ఎన్టీఆర్ సేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని ప్రజాసేవ



వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, ధనుంజయ మాజీ వార్డు మెంబెర్ సోమ శ్రీనివాస్ గుప్త, ప్రేమ్ గౌడ్, సరి కొండ వెంకటేష్ ,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ సమరానికి శ్రేణులు సమాయత్తం కావాలి



### : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### - కాటేదన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే వ్యూహాత్మక సమావేశం
### - క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం
### - కష్టపడే కార్యకర్తలకు భవిష్యత్తులో సముచిత స్థానం.. ఎమ్మెల్యే హామీ

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :
రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా, సమన్వయంతో ముందుకు సాగాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాస ప్రాంగణంలో కాటేదన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల స్థాయి ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు క్రియాశీల కార్యకర్తలతో ఆయన ఒక ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమరానికి సమయం ఆసన్నమవుతున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉండకుండా, నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ బూత్‌లు అత్యంత కీలకమైనవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి బూత్ పరిధిలోని క్రియాశీల సభ్యులను గుర్తించి, తక్షణమే బలమైన బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను, నాయకులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేయడం ద్వారానే రాబోయే ఎన్నికల్లో పార్టీ నిలబెట్టే అభ్యర్థుల భారీ మెజార్టీకి మార్గం సుగమం అవుతుందని ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా, శ్రద్ధతో పనిచేయాలి. రాబోయే రోజుల్లో పార్టీ కోసం నిరంతరం కష్టపడి, అంకిత భావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుంది. శ్రమించిన ప్రతి కార్యకర్తకూ భవిష్యత్తులో రాజకీయంగా మంచి స్థానాలు, సముచిత గౌరవం దక్కుతాయిన్నారు. పార్టీ అంతర్గత బలోపేతంపై జరిగిన ఈ ప్రాముఖ్యత కలిగిన సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఎన్. ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, మాధవరెడ్డి, సరికొండ వెంకటేష్, సుధాకర్ గౌడ్, సాయి రెడ్డి, నరసింహ

మాజీ వార్డు మెంబెర్ సోమ శ్రీనివాస్ గుప్త, యాదవ్, భాషా, శ్రీనివాస్, సుధాకర్, సనావుల భాయ్, అడిగే అర్జున్, సానం జీవన్ గౌడ్, హరిచరణ్, గట్టయ్య, యాదయ్య, రాజ్ కుమార్, ఓం ప్రకాష్, గోపి, బాబురావు, జగదీష్, గణేష్, జైపాల్, నారాయణ, అనంతం గౌడ్, పూరి గోపాల్ కృష్ణ, శ్రీనివాస్, సోమశిల అనిల్, పూల వెంకటేష్, పవన్, అనిల్, పెంటి మల్లేష్, ఏసు, శేఖర్, నాని, కిషోర్, రాంబాబు, జగదీష్, సురేష్ బండారి, యాదగిరి, రాము, ప్రభాకర్ నాయుడు, యాదిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అర్జున్, సహదేవ్, బాబన్న, మధుకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, కిషోర్, ఆంజనేయులు అదేవిధంగా మహిళా విభాగం నాయకురాళ్లు శరణమ్మ, లలిత, లావణ్య, నిర్మల, బూదిలేవి, రాధా, నీలం అనిత, మన్నెమ్మ, సుగుణమ్మతో పాటు రెండు డివిజన్లకు చెందిన ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో మహిళా కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేశారు.





## నార్సింగిలో ప్రభుత్వ భూమి కబ్జా యత్నం కలకలం!

### - నకిలీ జీవోలు సృష్టించి సర్వే నంబర్ 18పై కన్నేసిన ముగ్గురు కేటుగాళ్లు
### - తహసిల్దార్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు
### - నిందితుల ఇళ్లలో ముమ్మర సోదాలు.. గండిపేటలో ఉద్రిక్తత

రాజేంద్రనగర్, మే 28 ( వార్త వేదిక సూర్య ) :






రాజధాని శివార్లలో భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారు. తాజాగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాజేసేందుకు జరిగిన ఒక భారీ కుట్ర స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. నకిలీ జీవోలను సృష్టించి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలని చూసిన ముగ్గురు వ్యక్తులపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు మరియు రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం.. నార్సింగి పరిధిలోని సర్వే నంబర్ 18లో భారీగా ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలనే దురాశతో వేణుగోపాల్ గౌడ్, నిమ్మల భాగస్వామి గౌడ్, నిమ్మల రాజేష్ గౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు ఒక పథకం ప్రకారం తప్పుడు పత్రాలు సృష్టించారు. సదరు ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తమకే కేటాయించినట్లు నకిలీ జీవోలను తయారు చేసి, వాటితో అధికారులను, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు.

అంతటితో ఆగకుండా ఈ నకిలీ పత్రాల ఆధారంగా ఏకంగా హైకోర్టులోనే కేసులు దాఖలు చేశారు. అయితే, ఇటీవల ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా విచారించిన ఉన్నత న్యాయస్థానం.. ఆ పత్రాలు నకిలీవని తేలడంతో కేసును కొట్టివేసింది. దీంతో ఈ ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. కోర్టు తీర్పు అనంతరం నార్సింగి తహసిల్దార్ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా దక్కించుకోవడానికి నకిలీ జీవోలు సృష్టించిన ముగ్గురు నిందితులపై ఆయన నార్సింగి పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

కోర్టు నుండి సెర్చ్ వారెంట్లు పొందిన నార్సింగి పోలీసులు రంగంలోకి దిగి నిందితుల ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. గండిపేట విలేజ్ పరిధిలో కూడా పోలీసులు భారీగా మోహరించి తనిఖీలు చేపట్టారు. నిందితుల ఇళ్ల వద్ద భారీగా పోలీసులు మోహరించడంతో ఆయా ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సోదాల్లో నకిలీ పత్రాల ముఠాకు సంబంధించిన మరికొన్ని కీలక పత్రాలు, ఆధారాలు లభించే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

గట్టుప్పల మే28.వార్త వేధిక సూర్య:



గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 103 జయంతి వేడుకలను మండల పార్టీ కార్యదర్శి ఎండి పాషా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేకు కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారు సినిమా రంగంలోనూ, రాజకీయాల్లోనూ ఆయన ప్రజలకు చేసిన సేవలను, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన తీరును గుర్తు చేశారు. టీడీపీ గ్రామ కమిటీలను బలోపేతం చేసి తెలుగుదేశం పార్టీని పూర్వ వైభవం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు పెట్టికాల అంజయ్య,ఖమ్మం నరసింహ,కోణం రాము,చింతకాయల రాజు,బడుగు తిమ్మయ్య, పాల్గొన్నారు

సంపుటి : 2 సంచిక: 9 వార్త వేదిక సూర్య

హైదరాబాద్
శుక్రవారం, మే 29, 2026



# బక్రీద్ అంటేనే త్యాగం

## మానవాళికి ఒక గొప్ప జీవన సందేశం

## బక్రీద్ వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో జరిగిన బక్రీద్ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నల్లగొండ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నా నల్లగొండ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. అల్లా.. పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగ నిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఈ బక్రీద్ అని అన్నారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం గొప్ప త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ పండుగ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు. ఇది మానవాళికి ఒక గొప్ప జీవన సందేశం అని చెప్పారు. "తనకు అత్యంత ప్రియమైనదాన్ని సైతం దేవుని కోసం త్యాగం చేయడానికి సిద్ధపడటమే నిజమైన భక్తి. ఆ త్యాగ నిరతిని మన దైనందిన జీవితంలో కూడా అలవర్చుకోవాలని అన్నారు. బక్రీద్ అంటేనే త్యాగం. మనకున్న దాంట్లో లేనివారికి పెట్టడం, పేదలను ఆదుకోవడం, సమాజంలో అందరూ బాగుండాలని కోరుకోవడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. పండుగ నాడు చేసే త్యాగం వెనుక ఉన్న అసలు సందేశం ఏంటంటే మన స్వార్థాన్ని, అహాన్ని వదిలేసి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడటం. రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు "భారత్ జోడో" యాత్ర చేపట్టారు. అన్ని వర్గాలు,అన్ని మతాల ప్రజలు సమానమే, అందరు కలిసి మెలిసి ఉండాలనే గొప్ప సందేశంతో యాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించారు.దానివల్ల విద్యా,ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అనేదానికి ఇవి ఉదాహరణలు.

మన తెలంగాణ రాష్ట్రంలో,నల్లగొండలో మతసామరస్యానికి, గంగా-జమునా తెహజీబ్‌కు నిలువెత్తు సాక్ష్యం. ఇక్కడ హిందూ, ముస్లిం సోదరులు అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకుంటారు.

రంజాన్ అయినా, బక్రీద్ అయినా, దసరా అయినా అందరం ఒకే తాటిపై నిలబడి ఆనందాన్ని పంచుకుంటాం. 30 ఏళ్లుగా ఏ ఒక్క చిన్న ఘటన జరగకుండా కలిసి మెలిసి ఉంటున్నాం..అది నల్లగొండ ప్రత్యేకత ఈ ఐక్యత, ఈ సోదరభావం ఇలాగే ఎల్లకాలం వర్ధిల్లాలని నేను కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ మన ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉంది.

మీ అందరి ముఖాల్లో సంతోషం చూడటమే మా ప్రభుత్వ లక్ష్యం. విద్య, ఉపాధి రంగాల్లో మైనారిటీ సోదరులు ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలి. విద్య కోసం ఆధునిక పాఠశాలలు నిర్మిస్తున్నాం. అట్లాగే ఉపాధి కల్పన కోసం జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. షాదిఖానా కావాలని అడిగారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సమక్షంలోనే ల్యాండ్ అలాట్ చేసి అదికూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇస్తున్న. ఈ పండుగ మీ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇల్లాలు, ప్రతి బిడ్డ సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ పవిత్ర బక్రీద్ పర్వదినాన ఆ అల్లాహ్ కరుణాకటాక్షాలు మన తెలంగాణ రాష్ట్రంపై, ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మరోసారి మీ అందరికీ, మీ కుటుంబ సభ్యులకు నా తరపున, మన ప్రభుత్వం తరపున బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న అన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

గట్టుప్పల.మే28.వార్త వేదిక సూర్య:



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం ఘట్టుప్పల మండల కేంద్రం లో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా కొత్త బట్టలు ధరించి స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్ పండుగ అన్నారు.శాంతి,సామరస్యం, సోదర భావాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రబ్బాని పాషా మదర్ జాంగిర్ మౌలానా ఖదీర్ శోకత్ వాజిద్ అబ్బాస్ ఆరిఫ్ ఖలీల్ ఇక్బాల్ నయీమ్ జానీ వాహెద్ యూసఫ్ జలాబుద్ధిన్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, క్రైమ్ ప్రాపర్టీలు, సీజ్ చేసిన వాహనాలు, సీసీ కెమెరా పనితీరు, కోర్టు సంబంధిత రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ పోలీస్ వ్యవస్థ ను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్రామ స్థాయి సమాచార వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. దొంగతనాలు, చోరీలు, ఇతర ఆస్తి నేరాల నివారణకు రాత్రి, పగలు పటిష్ట గస్తీ నిర్వహించాలని, ముఖ్యంగా హైవేలు, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తరచుగా తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పి వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి,2టౌన్ సీఐ రాఘవ రావు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )

చర్లపల్లి మాజీ సర్పంచ్ మండల వైస్ ఎంపీపీ కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి అనారోగ్యంతో చర్లపల్లి లో మరణించిన వంగరి సత్తయ్య పార్థివదేహంపై గురువారం ఉదయం ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తను చిన్ననాటి నుండి కష్టజీవులు పేదల కోసం దోపిడి లేని రాజ్య స్థాపన కోసం సుమారు 70 సంవత్సరాల పాటు నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించిన మహాయోధుడు సత్తయ్య అని కొనియాడారు. సర్పంచిగా, ఎంపీటీసీగా చర్లపల్లి గ్రామ అభివృద్ధికి వారి సేవలు ఎంతో హర్షించదగినవి అని అన్నారు. ప్రజలు ఎక్కడ సమస్య తో బాధపడుతున్న ఎర్రజెండా భుజానేసుకుని అక్కడ నిలబడి ప్రత్యక్షంగా పోరాటాలు నిర్వహించి అనేక మందికి భూమి పంపిణీ ఇండ్లు ఇప్పించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు చేనేత కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజలందరి సమస్య మీద పనిచేసేవారని అన్నారు వారు కోరుకున్నాం దోపిడీ లేని కష్టజీవుల రాజ్యం సాధించేవరకు కార్యకర్తలంతా పోరాటాల్లో కొనసాగడమే వారికి ఘనమైన నివాళి అని అన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ,సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు ఊట్కూరు



నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, బొల్లు రవీందర్, వారి కుమారుడు ఒంగరి రమేష్ ,చర్లపల్లి మర్రిగూడెం పార్టీ సీనియర్ సభ్యులు కడారి నరసింహ, కర్నాటి శ్రీరంగం, గౌరీదేవి మధుసూదన్, గంజి రాజేష్, కత్తుల యాదయ్య , లకపాక రాజు, ఎండి సలీం రాపోలు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను తనిఖీ చేసిన కలెక్టర్





నల్గొండ టౌన్ మే 28 .వార్త వేదిక సూర్య.

నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రమైన తిప్పర్తిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పెండింగ్ పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు గురువారం ఆయన తిప్పర్తిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఇళ్లలో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లకు సంబంధించిన విద్యుద్దీకరణ, శానిటేషన్, కిటికీలకు అద్దాల అమరిక, బాత్రూములు, తలుపుల ఏర్పాటుతో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉందన్నారు ముఖ్యంగా పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ జ్యోతి, అధికారుల బృందం చంద్రశేఖర్, బాలునాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )



మిర్యాలగూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అన్నారు.గురువారం ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తాల కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. జూన్ 2 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కోరారు. అనంతరం మిర్యాలగూడ ఆర్‌డీఓ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. జూన్ 2 న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నందున సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, తాగునీటి ట్యాపులు, విద్యుత్ సౌకర్యాలు, కిటికీలకు గ్లాసులు, బాత్రూములు, ట్రాన్స్‌ఫార్మర్, స్ట్రీట్ లైట్లు తదితర అన్ని పనులను పూర్తి చేసి అప్పగించాలని, ఈ నెల 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పార్కులు, వాటర్ ప్లాంట్లు, గదుల శుభ్రత, సానిటేషన్, మరుగుదొడ్లు, మొక్కల నాటడం, మిషన్ భగీరథ నీటి సరఫరా, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు.ప్రతి ఇంటికి నీటి ట్యాపులు, ఎలక్ట్రికల్ లైన్లు, పంప్ హౌస్‌లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అలాగే గుంతల రోడ్ల మరమ్మతులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి లైన్లు పూర్తిచేయాలని, తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేయించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కరెంట్, ఫ్యాన్లు, బోర్డుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఇ శ్రీనివాస్, పంచాయతీ డి ఈ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామకృష్ణ కలెక్టర్ వెంట ఉన్నారు.

# జూన్ 3 న టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జర్నలిస్టులు తరలిరావాలి

## డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జూన్ 3 వ తేదీన నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆసంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య, ప్రధాన కార్యదర్శి కత్తుల యాదగిరి లు పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సమావేశంలో వారు మాట్లాడుతూ.. నల్లగొండ డివిజన్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,చిన్న పత్రికల జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఈ జిల్లా మహాసభ వేదిక కానుందని ఈ మహా సభకు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి,టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు చింత యాదగిరి, తెల్గమళ్ల దశరథ్, బోగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం సభ్యత్వం అందజేశారు.

సంపుటి : 2 సంచిక: 9 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ శుక్రవారం, మే 29, 2026



## వాన కురిసింది.. నల్లగొండ మురిసింది

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ లో గురువారం ఈదురు గాలులతో వాన దంచి కొట్టింది. గత కొన్ని రోజులు గా ఎండ వేడి, ఉక్క పోత తో ఇబ్బందులు పడ్డ నల్లగొండ ప్రజలు వర్షం కురవడం తో హర్షం వ్యక్తం చేసారు. పట్టణం లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.కురిసిన వర్షానికి రామగిరి ఎల్లమ్మ టెంపుల్ వద్ద నుంచి పానగల్లు ఫ్లై ఓవర్ వరకు డ్రైనేజీ జామైంది. మురుగు నీరు రోడ్డు పై ప్రవహించింది. కలెక్టర్ ఆఫీస్ సమీపం లోని శాంతి మహిళ మండలి ముందు వృక్షం కూలింది. వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.వీటి కాలనీ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదురుగా గాలివానకు భారీ హోడింగ్ విరిగి వేలాడింది.

రహమత్ నగర్ 22 వ వార్డు లోని రేషన్ షాపు వద్ద రోడ్డు జలమయమైంది. రేషన్ షాప్ కి వచ్చే పోయే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నల్లగొండ మండలం లోని ఎస్.టి కాలనీ శేషమ్మ గూడెం లో రాళ్ల వాన కురిసింది.

## కరకగూడెంలో ఘనంగా ఈద్-ఉల్-అద్‌హా నమాజ్ నిర్వహణ

### ఐక్యతతో ప్రార్థనల్లో పాల్గొన్న మండల ముస్లిం సోదరులు

### త్యాగం ప్రేమ సోదరభావానికి ప్రతీక బక్రీద్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం మే 23(వార్త వేధిక సూర్య)

ఈద్-ఉల్-అద్‌హా (బక్రీద్) పండుగ సందర్భంగా కరకగూడెం మండల ముస్లిం సోదరులందరూ కలిసి కరకగూడెం గ్రామపంచాయతీ మోతె గ్రామ చివరలోని బహిరంగ ప్రదేశంలో గురువారం ఈద్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, మానవత్వం, ఐక్యత భావాలతో ముందుకు సాగాలని కోరారు.అలాగే మండలంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై ప్రశాంత వాతావరణంలో నమాజ్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో

కరకగూడెం జామే మస్జిద్ సదర్ సజ్జాద్ హుస్సేన్, పద్మాపురం జామ మస్జిద్ సదర్ వీస.సద్దాం,మాజీ కో ఆప్షన్ సభ్యులు సొందు పాషా, పెద్దలు ఖాజా హుస్సేన్,ఎస. హకీమ్, పఠాన్ యాకూబ్, మహిముద్, సయ్యద్ ఫజల్,ఎస.రఫీ, పఠాన్ అక్బర్,సయ్యద్ షౌకత్,ఎని. యాకూబ్, అబ్దుల్లా, రియాజ్ , కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు, మండల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి

భద్రాచలం టౌన్, మే 28 (వార్త వేధిక సూర్య) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ మహాసభ మడకం పద్మ అధ్యక్షతన భద్రాచలంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణం శివారు కాలనీల నుండి వందలాదిమంది పేదలు చుట్టుపక్క గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లి ఉపాధి పొందుతున్నారని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో వందలాది మందికి ఉపాధికార్డులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పనులు చూపించడం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ ఉపాధి పనులు చూపించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులు చేసే వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా పథకం కింద ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా నాయకులు ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ...

వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పులు చేసి వి.బి. జి. రామ్ జి ఉపాధి చట్టాన్ని తేవటం పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని అన్నారు.

అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా గడ్డం స్వామి, బుయ్యని సౌభాగ్యం ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా, మడకం పద్మ, గుండె రమాదేవి, సహాయ కార్యదర్శులుగా కాకా రాధ, బాయమ్మలతో పాటు కమిటీ సభ్యులుగా సీతా మహాలక్ష్మి, గోలి జయ సోడి రాజమ్మ కోడె వరలక్ష్మి బాయమ్మ నాగమ్మ సావిత్రి లు ఎన్నికయ్యారు.

ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, వార్డు మెంబర్ ఇరప అనసూయ,ఐద్వా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి,గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజ శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, సిఐటియు నాయకులు చాట్ల శ్రీనివాస్ రాఘవయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి



## జూలై లో నిరవధిక సమ్మె తహసిల్దార్ ద్వారా మంత్రికి వినతి

నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ప్రకటించాలని లేనియెడల జులైలో నిరువదిక సమ్మె చేస్తామని లితెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు లు హెచ్చరించారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా రోడ్ భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి నల్గొండ తాసిల్దార్ కే పరశురాం ద్వారా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని ప్రకటించి రెండున్నర సంవత్సరాలు దాటిన అతి గతి లేదని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన చేస్తున్న సందర్భంలో అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ధర్నా శిబిరాలకు హాజరై వచ్చేది ప్రజా పాలన ప్రభుత్వం మీ కోరికలు న్యాయమైనవి పారితోషికాల పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దదింపండి కాంగ్రెస్ గెలిచిన వెంటనే మీకు ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

హామీ ప్రకారం మేనిఫెస్టోలో ప్రకటించిన నేటికీ వేతనాలు పెంచకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. జూన్ చివరి నాటికి ఫిక్స్ వేతనం ప్రకటించని యెడల జులై మొదటి వారంలో నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఇంకా అనేక సమస్యలు తో కూడిన వినతి పత్రాన్ని అనేకమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం స్పందించని యెడల జులైలో చేసే సమ్మెకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అవుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చెరుకు జానకి, సైదమ్మ, సునీత, హేమలత ,కవిత, మన్నెమ్మ, జ్యోతి, శోభ, రేణుక, సంతోష, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు







నల్లగొండ బ్యూరో, మే 28 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా నల్గొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా పార్లమెంటు కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి హైదరాబాదు రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్లగొండ నియోజక వర్గ మాజీ ఇంచార్జ్ ఎల్.వి యాదవ్, దేవరకొండ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలులోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందన్నారు. ఆవే పథకాలు ఇప్పటివరకు ప్రభుత్వాలు మారిన పేర్లు మార్చి కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఎన్నో పథకాలు తీసుకువచ్చి ప్రాజెక్టులు తీసుకువచ్చి తెలుగు యువ నాయకుల అభివృద్ధి కోసం ఎంతో పాటుపడుతున్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. తుమ్మల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల వల్ల మరియు ఐకెపి సెంటర్ల నిర్వాహకుల వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అన్ని ఐకేపీ సెంటర్ ల వద్దకు వెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఎల్ . వి యాదవ్ మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థానిక సంస్థలలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి వారి నాయకత్వం బలోపేతం కోసం కృషి చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి సాధారణ ప్రజనీకానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దగ్గర చేసిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, తేలు అన్నా రవి, కొండేటి దయాకర్, ఆరేళ్ల కొండలు, చిందాల సంపత్ , ఆడేం తిరుపతయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## మానుకోట రాళ్ల దాడి

### తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఒక అగ్నిపర్వతం

మహబూబాబాద్ , మే 28(వార్త వేధిక సూర్య):;

అది 2010 మే 28వ తేదీ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహబూబాబాద్ (మానుకోట) గడ్డపై జరిగిన 'రాళ్ల దాడి' కేవలం ఒక ఘటన మాత్రమే కాదు; అది ఆత్మగౌరవానికి ప్రతీక, అణచివేతకు వ్యతిరేకంగా ఎగసిన ప్రజాగ్రహ జ్వాల. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పట్టుదలతో పోరాడుతున్న తరుణంలో, తెలంగాణకు వ్యతిరేకంగా సమైక్యవాద నాయకులు మానుకోటలో సభ నిర్వహించాలని ప్రయత్నించడం ఉద్యమకారులకు అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. ఈ ఘటనకు నేటితో 16 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఆనాటి పోరాట పటిమను, త్యాగాలను స్మరించుకోవడం తెలంగాణ సమాజ బాధ్యత.

**అది ఆత్మగౌరవ పోరాటం**

అప్పటి రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తక్కువ చేసి చూపేందుకు సమైక్యవాద శక్తులు ప్రయత్నించాయి. ఇందులో భాగంగా మహబూబాబాద్‌లో సభ నిర్వహించాలని నిర్ణయించుకున్నాయి. ఇది తెలంగాణ వాదుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా భావించిన జేఏసీ నాయకులు, విద్యార్థి సంఘాలు మరియు ప్రజలు ఆ సభను అడ్డుకోవాలని నిర్ణయించుకున్నారు. కేవలం మాటలతో కాకుండా, తమ నిరసనను క్షేత్రస్థాయిలో చాటి చెప్పాలని భావించిన ఉద్యమకారులు భారీగా తరలివచ్చారు.

**ఘర్షణ మరియు గన్ మెన్ల కాల్పులు**

సభను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉద్యమకారులపై పోలీసులు, సమైక్యవాద నాయకుల గన్ మెన్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ అకస్మాత్తు చర్యతో అక్కడ పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఆ కాల్పుల్లో సుమారు 15 మంది ఉద్యమకారులు గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్న తమ సోదరులపై తుపాకులు ఎక్కుపెట్టడాన్ని చూసిన స్థానిక ప్రజలు, ఉద్యమకారులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు.

**రైల్వే స్టేషన్ కంకర రాళ్లే ఆయుధాలు**

అధికారదర్పంతో, తుపాకులతో అణిచివేయాలని చూసిన శక్తులపై ఉద్యమకారులు ప్రదర్శించిన ధీరత్వం అద్వితీయం. చేతిలో ఆయుధాలు లేకున్నా, సమీపంలోని రైల్వే స్టేషన్ ట్రాక్ నుండి కంకర రాళ్లను సేకరించి, వాటిని ఆయుధాలుగా మార్చుకున్నారు. వర్షంలా కురిసిన రాళ్ల దాడికి సమైక్యవాద నాయకులు, వారి అనుచరులు తట్టుకోలేక అక్కడి నుండి పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. 'మానుకోట రాళ్ల దాడి'గా చరిత్రకెక్కిన ఈ ఘటన, తెలంగాణ ఉద్యమానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది.ఈ రాళ్ల దాడి అనేక కారణాల వల్ల చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది.

**నాయకత్వ లేమి లేని పోరాటం**

ఇది కేవలం ఒక పార్టీకి లేదా ఒక వ్యక్తికి పరిమితమైనది కాదు, ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజా ఉద్యమం. భయానక వాతావరణంలో తెగింపు: తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలబడటం, తెలంగాణ ప్రజల పట్టుదలను ప్రపంచానికి చాటిచెప్పింది.

ఉద్యమ మలుపు ఈ ఘటన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. రాజకీయ నాయకులకు, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల మనోభావాల తీవ్రత అర్థమైంది. నేటి తరానికి సందేశం మానుకోట రాళ్ల దాడి ఘటన మనకు కొన్ని ముఖ్యమైన పాఠాలను నేర్పుతుంది. వేల సంఖ్యలో ప్రజలు ఏకతాటిపై నిలిచినప్పుడు ఏ శక్తి అయినా తలవంచక తప్పదని ఈ ఘటన నిరూపించింది.ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్ని అయినా సరే, అది ఎంతటి శక్తివంతుల నుండైనా ఎదిరించాలనే స్ఫూర్తిని నేటి తరానికి అందించింది.

**బలిదానాల స్ఫూర్తి**

ఒక రాష్ట్రం ఏర్పడటంలో ఎంతోమంది త్యాగం, రక్తపాతం దాగి ఉన్నాయన్న విషయాన్ని ఈ ఘటన మనకు గుర్తుచేస్తుంది.

నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించి, అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో, ఆనాడు మానుకోటలో నిప్పులు చెరిగిన ఆ ఉద్యమకారుల త్యాగాలను, వారు ప్రదర్శించిన ఆత్మగౌరవ పోరాటాన్ని గౌరవించుకోవడం అత్యవసరం. ఆ రాళ్ల దాడి కేవలం ఒక ఘటన కాదు, అది ఒక జాతి ఆత్మవిశ్వాసం. ఆ స్ఫూర్తిని నిరంతరం వెలిగించుకుంటూ, తెలంగాణను మరింత సుభిక్షంగా మార్చుకోవడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి.

## మండలంలో ఎన్టీఆర్ జయంతి

### మహానాడు కార్యక్రమాలు ఘన విజయం.

చింతూరు మే 28 (వార్త వేధిక సూర్య)



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానేత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా చింతూరు సెంటర్‌లో నిర్వహించిన జయంతి వేడుకలు మరియు అనంతరం నిమ్మలగూడెంలో నిర్వహించిన 2వ రోజు హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం చింతూరు మండలంలో ఘన విజయవంతమయ్యాయని తెలుగు దేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్ తెలిపారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిమ్మలగూడెంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో చింతూరు మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇంచార్జులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు మరియు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా రంపచోడవరం అబ్జర్వర్ బాలాజీ చింతూరు మండల మహానాడు కార్యక్రమాన్ని సందర్శించి పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేయడం, నాయకులు మరియు కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.

కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్క పార్టీ నాయకుడు, కార్యకర్త, అభిమానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత, క్రమశిక్షణ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని మహ్మద్ జమాల్ ఖాన్ పిలుపునిచ్చారు.

# కొండగడపలో వరి కొయ్యలు దగ్ధం



**మోత్కూరు, మే 28 (వార్త వేదిక సూర్య) :** మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో గురువారం మధ్యాహ్నం సమయంలో గుంటి చెరువు క్రింద గుర్తుతెలియని వ్యక్తులు పెట్టిన మంటలకు 50 ఎకరాల పైగా వరి కొయ్యలు గడ్డి పూర్తిగా తగలబడిపోయింది. ఈ ప్రమాదంలో 30 మంది పైగా రైతులకు చెందిన బోర్లు స్టార్టర్లు విద్యుత్ వైర్లు ఖాళీ బూడిదయ్యాయి.త్రీవ నష్టాలలో కూరుకుపోయిన తమను రాష్ట ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని ఆయా బాధిత రైతులు కోరారు.

# జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో వెలియనున్న ప్రపంచ రికార్డు నంది

**- విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి**



**సంగారెడ్డి వార్తా వేదిక సూర్య మే 28:** సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. 30 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పు, 19 అడుగుల ఎత్తులో నందీశ్వర విగ్రహాన్ని తయారు చేయిస్తామని చెప్పారు. రాయి బరువు 684 టన్నులు ఉంటుందన్నారు. విగ్రహం కు సంబంధించిన రాయి కంది మండలం ఎర్ధనూర్ శివారులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో లభ్యమైనట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం లో ఉన్న నంది ప్రస్తుతం అతిపెద్ద విగ్రహం అని చెప్పారు. ఆశ్రమంలో త్వరలో ఏర్పాటుచేసే నంది విగ్రహం దానికంటే ఎత్తు బరువు ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో భారీ వాహనంలో ఊరేగింపుగా ఆశ్రమానికి తీసుకువస్తామని తెలిపారు. విద్యాపీఠం మీడియా ఇన్చార్జి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అతిపెద్ద నందీశ్వర విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. ఇందులో తాను కూడా భాగస్వామిని కావడం పూర్వజన్మ అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం నందీశ్వర ప్రతిమను ఆవిష్కరించారు. సమావేశంలో సభ్యులు ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**- ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోంది**

**- ముందస్తు పరీక్షలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు**

**- యశోద గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ పోలవరపు నవీన్**



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య మే 28 :** ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు పేర్కొన్నారు.ఈరోజు సంగారెడ్డి లో నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్‌లు, అధిక మద్యపానం వంటి కారణాలతో లివర్ దెబ్బతింటోందన్నారు. లివర్ డ్యామేజ్‌ను "సైలెంట్ కిల్లర్"గా అభివర్ణిస్తూ, కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు బయటపడే వరకు చాలా మందికి వ్యాధి ఉన్న విషయం తెలియదన్నారు. అప్పటికే వ్యాధి ముదిరిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని సూచించారు. హెపటైటిస్ బి, సి వైరస్‌లు చాలామందికి తెలియకుండానే శరీరంలో ఉండి క్రమేపీ లివర్‌ను దెబ్బతీస్తాయని తెలిపారు. ముందుగానే పరీక్షల ద్వారా గుర్తిస్తే వ్యాక్సినేషన్, చికిత్సలతో ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన లక్ష్యంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఫ్యాటీ లివర్ నివారణకు కొలెస్ట్రాల్, డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలను కూడా అదుపులో ఉంచుకోవాలని సూచించారు. అధిక మద్యపానం వల్ల ప్యాంక్రియాటైటిస్ వచ్చే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాంతకంగా మారే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు. మద్యపానం తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చన్నారు.అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. మలవిసర్జనలో మార్పులు, మోషన్‌లో రక్తం పడటం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కొలనోస్కోపీ ద్వారా పేగుల్లోని పాలిప్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి తొలగించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. పాశ్చాత్య దేశాల్లో కొలనోస్కోపీ అవగాహన పెరగడంతో పెద్దప్రేగు క్యాన్సర్ కేసులు గణనీయంగా తగ్గాయని వివరించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ డాక్టర్ నవీన్ పోలవరపు మెడికల్ గ్యాస్ట్రో ఎంటెరాలజిస్ట్ , కార్పొరేట్ రిలేషన్స్ ఆఫీసర్ మహేష్, సంగారెడ్డి అధికారి గోపాల్ పాల్గొన్నారు.

# పవిత్ర త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాల్వేరు అశోక్**

**రామన్నపేట , మే 28 (వార్తా వేదిక సూర్య)** రామన్నపేట బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని రామన్నపేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాల్వేరు అశోక్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ, సోదర భావంతో పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గా, ప్రార్థన స్థలాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ మోటే రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఎ.మజీద్, చేనేత సంఘం చైర్మన్ జెల్ల వెంకటేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, ఈద్గా చైర్మన్ వాహిద్, నాయకులు ఎండి నాసర్, ఎండి అక్రమ్, మోటే మహేష్, అంజాత్, నకిరేకంటి సుదర్శన్, మన్సూర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

**- బీజేపీ మండల ఇన్‌ఛార్జ్ కామిటికారి కృష్ణ**

**- బీజేపీ మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"**

**- ప్రత్యేక సమీక్షా సమావేశం**

**మోటకొండూరు, మే 28 (వార్త వేదిక సూర్య):–** ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు, మోటకొండూరు మండల ఇన్‌ఛార్జ్ కామిటికారి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మోటకొండూరు మండల కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ) కార్యక్రమంపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామిటికారి కృష్ణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో దొంగ ఓట్లను పక్కాగా గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లయితే, వాటిని వెంటనే గుర్తించి సవరించాలని సూచించారు. పార్టీకి చెందిన బీఎల్ఏ–2 లు, ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ.. అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ ముఖ్యమైన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, పల్ల జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ గౌడ్, బూత్ అధ్యక్షులు పూర్ణ తిరుమలేష్, సొప్పరి సాయి, గాజుల బంగారి గౌడ్, నుచ్చు క్రాంతి కుమార్, భూమండ్ల మురళి మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి జేబు సంస్థలుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,**

**- సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు**

**వలిగొండ: మే 28 (వార్తా వేదిక సూర్య) :** కేరళ రాష్ట్రంలోని 10 సంవత్సరాలు అనేక ప్రజా అనుకూల కార్యక్రమాలు నిర్వహించి కేరళ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది అవినీతిరహిత పాలనను కొనసాగించిన మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ పై ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా, సైద్ధాంతికంగా ఎదుర్కొనలేక కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుమ్మక్కై కేంద్ర దర్యాప్తు సంస్థలను తన జేబు సంస్థలు గా మార్చుకుని దాడులు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు.

గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో పినరై విజయన్ ఈడి దాడులను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అనేకమంది అవినీతిపరులను తమ పార్టీలకు చేర్చుకొని అవినీతిని పెంచి పోషించే బిజెపి తమ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించి, ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ ఉద్దేశపూర్వకంగా తమ జేబు సంస్థలు గా మారిన కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని దాడులకు పాల్పడుతుందన్నారు ఈ రకంగా వ్యవహరించడం వల్ల దేశంలో ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు వీరికి తోడు కేరళ రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కై కేరళలో సిపిఎం ను లేకుండా చేయాలని కుట్ర రాజకీయాలకు తెరలేపారని ఇది సాధ్యం కాని విషయమన్నారు మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై కేరళ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి పినరై విజయన్ ను అరెస్టు చేయాలంటూ ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కేరళలో సిపిఎం ను బలహీనపరచాలని తద్వారా బిజెపితో అంటకాగాలనే ప్రయత్నాలను కేరళ సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కేరళ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కై మాజీ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ను గాని సిపిఎం ను గానీ ఏమీ చేయలేవని హెచ్చరిక చేశారు, సిపిఎం ను దాడులతో నిర్బంధాలతో అణిచివేయలేరని ప్రతిఘటన ఉద్యమాలతో మరింత ముందుకు సాగుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్,దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య, బూడిద మనమ్మ,వేముల నాగరాజు,శీలం ఇందిర, నాయకులు మద్దెల మారయ్య,కొమ్ము స్వామి,ధ్యానబోయిన యాదగిరి,కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేశం,పాలోజు శంకరాచారి,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇంటిపై ఈడీ దాడులు చేయడం హేయమైన చర్య

**- సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు**

**మోత్కూరు, మే 28 ( వార్త వేదిక సూర్య):** ప్రతినిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న కేరళ ముఖ్యమంత్రి సిపిఐ(యం) పొలిట్ బ్యూరో సభ్యులు పినరయ్ విజయన్ ఇంటిపై ఈడీ దాడులు చేయడం హేయమైన చర్య అని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు.గురువారం కేరళ మాజీ సీఎం విజయన్ ఇంటిపై ఈడీ దాడులు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని పాలడుగు గ్రామంలో వలిగొండబిబితొర్రూరు ప్రధాన రహదారిపై సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భాజపా, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తులే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈడీ దాడులు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థిక నేరాలకు సభందించి విషయాలలో సిపిఎం నాయకులపై ఏఒక్కరిపై కేసులు నమోదుకాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కేరళలో కాంగ్రెస్ నాయకులపై ఆర్థిక వ్యవహారాల విషయంలో అనేక కేసులున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సిపిఎం నాయకులను టార్గెట్ చేస్తూ, కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని,కార్పొరేట్ చేతులల్లో ఉన్న విద్య, వైద్య రంగాలను తమ అధీనంలోకి తీసుకొని దేశంలోని విద్యార్థులందరికీ ఉచ్చిత విద్యా, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇంటిపై ఈడీ దాడిని ప్రజలు,ప్రజాతంత్ర వాదులు లౌకికశక్తులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి,దడిపల్లి సైదులు,గంటెపాక బుచ్చిరాములు,కాశమేని శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 9
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శుక్రవారం,
మే 29, 2026

# శ్రీ శక్తి భవన నిర్మాణానికి స్థల పరిశీలన



**మోత్కూరు, మే 28 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామానికి ఇటీవల ఎన్.ఆర్.జి. ఎస్.నిధుల నుంచి మహిళ సమైక్య (శ్రీ,శక్తి) భవనం మంజూరైంది. ఈ స్థలాన్ని ఆ గ్రామ పరిధిలోని గోపాలమిత్ర భవన వెనుక వైపున నిర్మించుటకు ఆ గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్, ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం గురువారం వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతిథులు గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని మల్లేష్, బోటిక ధనంజయ, కారు పోతుల పుష్ప చంద్రయ్య, పైళ్ళ మహా లక్ష్మీ సతీష్, మాజీ సర్పంచులు సుధా గాని పాండు, బత్తిని తిరుమలేష్, గ్రామస్తులు బత్తిని సుదర్శన్, కారిపోతుల ముత్యాలు, లోతుకుంట లచ్చయ్య, లోతుకుంట స్వామి, బత్తిని శ్రీను, నల్లభోగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 30,31 తేదీలలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలు



**మోత్కూరు, మే 28. (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు వాగు వెంట ఉన్న శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబతల్లి దేవతలకు ఈనెల 30 ఉదయం 7గంటలకు జల బిందెలు సాయంత్రం 5 గంటలకు బోనాలు ,30 రాత్రి తెల్లవారుజామున 1:35 కంఠమహేశ్వర స్వామి, సూరమంబాతల్లి కళ్యాణోత్సవం జరుగుతుందని,ఆ ఆలయ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది 31 ఉదయం 5 గంటలకు ఎల్లమ్మ తల్లి, వనమైసమ్మ,తల్లి, ముస్తాదుల పూజ, అనంతరం బలిహోరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు మంత్రి ఎమ్మెల్యే మోత్కూరుకు రాక

**మోత్కూరు, మే 28 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ మనవరాలు శ్వేత లను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళ కమిషన్ సభ్యురాలుగా నియమితులయ్యారు. వారిద్దరిని ఈనెల 29న (శుక్రవారం) మోత్కూరు పట్టణంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో సన్మానించనున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు




# విద్యా విధానంలో నూతన విప్లవాత్మక మార్పులు

**- ఈ ఏడాది నుంచి అల్పాహారం పాలు ప్రతి విద్యార్థికి 21 వస్తువులతో కిట్లు ఒకే రాష్ట్రం ఒకే యూనిఫాం జూన్ 02 నుంచి కళాశాల, 12 నుంచి పాఠశాలలో ప్రారంభం**



**మోత్కూరు, మే 28( వార్త వేదిక సూర్య):** 2026బి2027 నూతన విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో విద్యా విధానంలో విప్ల వాత్మక మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే సంకల్పంతో ఒకే రాష్ట్రం ఒకే యూనిఫామ్ విధానం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులందరికీ ఒకే రకమైన యూనిఫామ్ అందించి సోదర భావన ధనిక, పేద అనే తేడాలు లేకుండా ఉండటం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి విన్నుత తరహాలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయనున్నారని ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. విద్యార్థులందరికీ 21 రకాల కిట్లు అందేలా చర్యలు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 21 రకాల విద్యకు సంబంధించిన కిట్లను పంపిణీ చేయనున్నారని తెలుస్తోంది. నాణ్యత ప్రమాణాలలో కూడిన వస్తువులు ఉండే విధంగా ప్రభుత్వం పొందించడానికి సిద్ధమైంది. ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, టై టై ,బెల్టు, షూలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎలేజర్స్, జామెట్రిక్ మెంట్, రియల్ డిక్షనరీ తదితర వస్తువులలో కూడిన 21 కిట్లు అందించనున్నారు. విద్యార్థులకు అల్పాహారం లిపాలుబి1లి ప్రభుత్వ పాఠశాలలో వెళ్లే ప్రతి విద్యార్థి అర్థం కాకలిలో ఉండకూడదనే లక్ష్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజు ఉదయం వేళలో అల్పాహారం అందించనున్నారు అనంతరం 150 నుంచి 200 మిల్లీమీటర్ల విజయ డైరీ కి చెందిన స్వచ్ఛమైన పాలు కూడా ఇవ్వనున్నారు. ప్రయోజనాలు. 2. ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలని, ఇమ్యూనిటీ శక్తి పెంచాలని, ఎముకలు బలంగా ఉంటానే చదువుపై ఏకాగ్రత ఉండేవిధంగా చర్యలు తీసుకుంటుంది. దీనితో పాటు విద్యార్థుల హాజరు శాతం పెంచి వారి భవిష్యత్తు బంగారు బాటలో చేయాలనే సంకల్పంతో ప్రతి విద్యార్థికి ఆరోగ్యకరంగా ప్రయోజనాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమలు చేయాలి. . ప్రభుత్వం అన్ని ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, ఎల్. కే.జీ., యూకేజీ నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలి. వేసవిలో ఉపాధ్యాయులు ఇంటింటికి బడిబాట పేరిట నూతన అడ్మిషన్లు చేపట్టాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తెలియపరచి వారి సంఖ్యను పెంచే దిశగా చొరవ చూపాలి. ఇలా పునాది లోనే ఉపాధ్యాయులు కాస్తా కష్టపడితే భవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాలను బలోపాతం అవుతాయని విద్యారంగాన్ని నిపుణులు,మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న కార్యక్రమాలు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. 3 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు 100 మిల్లీ లీటర్ల ప్యాకేజ్ పాలును అందిస్తున్నారు.

**పేద విద్యార్థులకు అల్పాహారం ఎంతో ఉపయోగకరం**

**బుర్ర పృథ్వీక,9వ తరగతి విద్యార్థినీ**



ప్రభుత్వ పాఠశాలలో ఉదయం వేళలో రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం అందించడం పట్ల పేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరం. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వ పాఠశాలలో బలోపతం కానున్నాయి. అల్పాహారంపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా.

**ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : రాకేష్ 8వ తరగతి విద్యార్థి**



నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు సమిష్టిగా అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి 21 రకాల వస్తువులను అందించడం హర్షించదగ్గ విషయం. ప్రభుత్వ పాఠశాలలో ఒకే రాష్ట్రం ఒకే యూనిఫామ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకురావడం శుభ పరిణామం. ఉదయం వేళలో అల్పాహారం అందించడం ద్వారా కూలీ,నాలీ చేసుకునే పేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుంది..నిరుపేదలకు అండగా నిలుస్తున్న పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోకి చేరాలి. తల్లిదండ్రులు ఆ దిశగా కృషి చేయాలి.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**- ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసుచందర్ గౌడ్**

**ఆలేరు /వార్త వేధిక సూర్య :-** ఆత్మకూరు మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ఎంతో ఘనంగా జరుపుకున్నారు ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ముస్లిం సోదరులకు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసినారు ముస్లిం సోదరి మణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలని సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు తమకు


కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడం అనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు అల్లా ఆశీస్సులతో ఆత్మకూరు ప్రజలు రైతులకు సకాలంలో వర్షాలు కురిసే సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మజీద్ సదరు ఎండి అజీముద్దీన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**మోత్కూరు, మే 28 (వార్త వేదిక సూర్య):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో బక్రీద్ వేడుకలను ఈద్గా (మసీదు) వద్దకు చేరుకొని ప్రత్యేక



ప్రార్థనలు నిర్వహించారు. ప్రతిఏటా అల్లాస్ దీవెనలు స్మరించుకొని మత సామరస్యంగా జరుపుకుంటామని ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఈ పండుగను సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖాజామియా, మహమ్మద్ అలీ , మహమ్మద్ రఫీ, సాదిక్ , నిజాం ,వహీద్, పర్వేజ్, మహ్మద్ సమీర్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**